అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 220. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.20.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## బీజేపీ తిరంగా ర్యాలీలో ఉద్రిక్తత

ఖమ్మం:అమృత్ తెలంగాణ: బీజేపీ సోమవారం నిర్వహించిన తిరంగా ర్యాలీ ఖమ్మంలో ఉద్రిక్తతకు దారితీసింది. స్థానిక ఇల్లందు క్రాస్‌రోడ్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద బీజేపీ కార్యకర్తలు, యువకుల మధ్య ఘర్షణ నెలకొంది. ర్యాలీ 100 మీటర్ల దూరం ఉండగానే పోలీస్ కానిస్టేబుల్ ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఆసుపత్రికి వెళ్లాల్సిన ఇద్దరు యువకులు తమ పరిస్థితిని కానిస్టేబుల్‌కు వివరించినా వినలేదు. ఈ లోగా ర్యాలీ అక్కడికి రావడం తలపై టోపీ ధరించి ఉన్న యువకులను చూసి మతం పేరుతో బీజేపీ కార్యకర్తలు కామెంట్ చేయడం వివాదానికి దారితీసింది. బీజేపీ కార్యకర్త ఒకరు యువకుని తలపై ఉన్న టోపీ తీసి కాలు కింద వేసి తొక్కడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ యువకులను స్టేషన్‌లోకి తీసుకువెళ్లారు. ఇంతలో సమాచారం అందుకున్న ఆ యువకుల అనుచరులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో నేటి నుండి మద్యం ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఫుల్ బాటిల్‌కు రూ.40, హాఫ్ బాటిల్‌కు రూ.20 మరియు క్వార్టర్ బాటిల్ రూ.10 వరకు ధరల పెరుగుదల ఉండవచ్చు. అధికారికంగా ఇంకా ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ఆదివారం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ అందుబాటులో లేకపోవడం, సవరించిన రేట్లతో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడంలో మార్పులు జరుగుతున్నాయని సూచిస్తుంది. అధికారిక ప్రకటన లేదని, ధరల స్థిరీకరణ కమిటీ ఇప్పటికే మద్యంపై 10% నుండి 15% పెంపును సూచించిందని అధికారులు చెబుతున్నారు. అయితే సిఫార్సులను ముఖ్యమంత్రి ఆమోదం పొందాల్సి ఉందని, ఫైల్ ఆయన పరిశీలన కోసం పెండింగ్‌లో ఉందని అధికారులు పేర్కొన్నారు. ధరల పెరుగుదలతో నెలకు రూ.150 కోట్ల వరకు అదనపు ఆదాయం వస్తుందని వారు భావిస్తున్నారు. వైన్ డీలర్లకు కూడా ధరల పెరుగుదల గురించి అధికారికంగా సమాచారం ఇవ్వలేదని, ఈ పెంపు కొత్త స్టాక్‌లకు వర్తిస్తుందాలేదాఉన్న స్టాక్‌కు వర్తిస్తుందాఅనేది వారికి స్పష్టత లేదు.

# ఇందిరా సౌరగిరి జల వికాసం గిరిజనులకు వరం

మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: "తెలంగాణ ప్రజల ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్నాం.. అభివృద్ధి విషయంలో మంత్రివర్గం ఎంతో కృషి చేస్తోంది.. ఇప్పుడు ప్రారంభించుకుంటున్న ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం గిరిజనులకు వరంలాంటిది.. ఆడబిడ్డల ఆర్థిక పురోభివృద్ధి కోసం పాటుపడుతున్నాం.. రాబోయే రోజుల్లో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.. ఒక ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడి ఎదిగితే ఆ కుటుంబం, ఆ ప్రాంతం ఎదుగుతుంది" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గిరిజనుల అభ్యున్నతికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరా సౌరగిరి జల వికాసం పథకాన్ని సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ ప్రాంతంలోని మాచారంలో సీఎం ప్రారంభించారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో మాచారం చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీఎం, మంత్రులు సీతరామాంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఆ తర్వాత మాచారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం పైలాన్‌ను ప్రారంభించారు. గిరిజనుల కోసం రూ.12,600 కోట్లకు సంబంధించిన నల్లమల డిక్లరేషన్‌ను మంత్రులతో కలిసి సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. ఒకప్పుడు నల్లమల అంటే ఎంతో వెనుకబడిన ప్రాంతమని, ప్రస్తుతం ప్రజల ఆశీస్సులతో ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రిగా వచ్చి అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అప్పట్లో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను గెలిపించాలని ఎన్నికల సమయంలో తాను కోరగా యాభైవేల పైచిలుకు మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. తాను నల్లమల బిడ్డగా చెప్పుకోవడానికి గర్వంగా ఉందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో..ఈ ప్రాంత బిడ్డగా తనకూ అంతే ఉ ందని చెప్పారు. నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని, నిధులు విడుదల చేయాలని మంత్రులను కోరారు. గిరిజనులు ఆత్మగౌరవంతో ఉ ండే విధంగా ఇందిరా సౌరగిరి జలవికాసం పథకం చేపట్టినట్టు తెలిపారు. ఈ రోజు చెంచు ఆడపడుచులతో మాట్లాడానని, అలివేలు అనే మహిళ తోటల పెంపకం గురించి చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించడంతోపాటు ఇండ్లకు, వ్యవసాయ అవసరాలకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలి చ్చినట్టు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో రైతులందరికీ సోలార్ పంపుసెట్లను రాబోయే వంద రోజుల్లో ఉ చితంగా అంద జేస్తామని చెప్పారు. ఈ విషయంలో అచ్చంపేట ప్రపంచానికి, దేశానికి ఆదర్శంగా ఉంటుందన్నారు. పాలమూరు జిల్లా వారికి పాలన చేతకాదని అవహేళన చేసే వారికి.. తాము తట్ట, పార పనితోపాటు పరిపాలన కూడా చేస్తామని ఏడాదిన్నరలో నిరూపిం చామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని సీఎం వివరించారు. అప్పట్లో మాజీ ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని చెప్పారని, కానీ తమ ప్రభుత్వంలో సన్నరకం వడ్లను పండిస్తే రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన సన్నవడ్లను తిరిగి రేషన్ ద్వారా ప్రజలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, గహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ది




చేకూరుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అలాగే, పొదుపు సంఘాల సభ్యులకు ఆర్టీసీ బస్సులను ఇచ్చి వాటికి వారిని యజమానులను చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఒకప్పుడు సోలార్ అంటే అదానీ, అంబానీలకే అనుకునే వారని, ప్రస్తుతం తాము ఆడబిడ్డలకు, గిరిజన పుత్రులకు సైతం అందిస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు పెట్రోల్ బంకులు కూడా కేటాయించి వారే స్వయంగా నడిపే విధంగా చేశామన్నారు. ఆడబిడ్డలకు హైదరాబాద్ శిల్పారామం పక్కన స్థలం కేటాయించి వారి ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాట్లు చేశామన్నారు. తాము వచ్చిన మొదటి సంవత్సరం లోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రయివేట్ రంగాల్లోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు. 12 యూనివర్సిటీల్లో వైస్‌చాన్స్‌లర్లను నియమించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ దిగ్గజ కంపెనీలను తీసుకొస్తున్నామని, ఈ విషయంలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. శాంతిభద్రతల విషయంలోనూ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచినట్టు కేంద్రం ప్రకటించిందన్నారు. పన్నుల వసూళ్లలోనూ నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందని వివరించారు. అప్పట్లో భూమి, భుక్తి కోసం పోరాటాలు, స్వేచ్ఛ కోసం పోరాటాలు జరిగాయని, వాటిని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు 25 లక్షల ఎకరాల భూములను అందించి వారికి ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత తమకే దక్కుతుందన్నారు.

ఇందిరాగాంధీలా ఉండాలి..

ప్రధానమంత్రి ఎలా ఉండాలంటే ఇందిరాగాంధీలా ఉండాలని పహల్గాం ఘటనతో ప్రతి ఒక్కరికీ తెలిసి వచ్చిందని సీఎం అన్నారు. ప్రతి పేదవారి గుండెల్లో తండాల్లో, గూడేల్లో ఇంది రాగాంధీ ఉన్నారని తెలిపారు. అందువల్లే ఈ పథకానికి ఇందిరా సోలార్ వికాసం పథకంగా పేరు పెట్టినట్టు చెప్పారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గంలో స్వయం సహాయక బృందాలకు రూ.119 కోట్ల చెక్కులు అందజేశారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు జ్ఞాపికలు అందజే శారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మళ్లీ వస్తున్న కరోనా

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: కొన్ని ఏండ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా మళ్లీ తన కోరలు చాచుతోంది. గత కొన్ని వారాలుగా సింగపూర్, హాంకాంగ్‌ల్లో కోవిడ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. భారత్‌లో సోమవారం నాటికి 257 క్రియాశీల కేసులు ఉన్నాయి. అయితే ఈ కేసులన్నీ స్వల్ప తీవ్రతతో కలిగి ఉన్నవని, ఆస్పత్రుల్లో చేరాల్సి అవసరం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఇతర దేశాల్లో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దేశంలో పూర్తి అప్రమత్తతో ఉన్నామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్‌పీ), ఐసిఎంఆర్ ద్వారా కోవిడ్‌తో సహా శ్వాసకోశ వైరల్ వాధ్యుల నిఘా కోసం బలమైన నిఘా వ్యవస్థ దేశంలో ఉందని




ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎమర్జెన్సీ మెడికల్ రిలీఫ్ (ఈఎంఆర్), డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల నిపుణులతో ఇటీవల డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశం తరువాత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.

# తగ్గనున్న డిగ్రీ సిలబస్!

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో 2025-26 విద్యాసంవత్సరం లో డిగ్రీ సిలబస్‌లో మార్పులు చేయాలని ఉన్నత విద్యామండలి కసరత్తు ప్రారంభించింది. అయితే విద్యార్థులపై భారం ఉండకుండా సిలబస్ తగ్గే అవకాశమున్నది. ఈ దిశగా ఉన్నత విద్యామండలి చర్యలు చేపడుతున్నది. ఇప్పటి వరకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్)లో భాగంగా డిగ్రీ విద్యార్థులకు 150 క్రెడిట్లు ఉన్నాయి. గతనెల 29న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దాని ప్రకారం మూడేండ్ల డిగ్రీ కోర్సుకైతే కనీసం 120 క్రెడిట్లు, నాలుగేండ్ల కోర్సుకైతే 160 క్రెడిట్లు ఉండాలి. యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా క్రెడిట్లను కుదించే పనిలో ఉన్నత విద్యామండలి నిమగ్నమైంది, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ్)లో భాగంగా 125 నుంచి 130 క్రెడిట్లు ఉండేలా సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నది. ఇప్పటికే ముసాయిదా క్రెడిట్ విధానాన్ని తయారు చేసింది. దీనిపై విశ్వవిద్యాలయాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) చైర్మెన్లు, రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి సంప్రదింపులు జరుపుతున్నది. ఆన్‌లైన్‌లో



వారి అభిప్రాయాలను సేకరించింది. త్వరలోనే విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ) సమావేశం నిర్వహించి క్రెడిట్లపై తుది నిర్ణయం తీసుకునే అవకాశమున్నది.

4 సెమిస్టర్లకే భాషాసబ్జెక్టుల పరీక్షలు

భాషా సబ్జెక్టులకు సంబంధించి ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం తెలుగు, ఇంగ్లీష్‌తోపాటు ఇతర మాధ్యమాలకు సంబంధించి ఆరు సెమిస్టర్లకు పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి నాలుగు సెమిస్టర్ల పరీక్షలే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. 2024-25 విద్యాసంవత్సరం వరకు తెలుగు సబ్జెక్టుకు 20 క్రెడిట్లు ఉంటే వచ్చే విద్యాసంవత్సరంలో 12 క్రెడిట్లకు తగ్గించే అవకాశమున్నది. ఇంగ్లీష్‌కు సంబంధించి 20 క్రెడిట్ల నుంచి 16 క్రెడిట్లకు కుదించనున్నారు. డిసిప్లిన్ స్పెసిఫిక్ ఎలెక్టివ్ (డీఎస్‌ఈ)కి సంబంధించి ఇప్పటి వరకు 30 క్రెడిట్లు కొనసాగుతున్నాయి. అవి 22 క్రెడిట్లకు తగ్గే అవకాశమున్నది. అయితే మారుస్తున్న డిగ్రీ సిలబస్‌లో 20 శాతం వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, పరిశోధనకు సంబంధించిన అంశాలుండేలా చర్యలు తీసుకుంటున్నారు. మార్పు చేసిన సిలబస్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి తెస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. విద్యార్థులే కేంద్రంగా డిగ్రీ విద్యలో సంస్కరణలను తెస్తున్నామని వివరించారు. పరిశ్రమలు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉపాధి అవకాశాలను పెంచేలా సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నామని అన్నారు.

# గూఢచారిణి జ్యోతి మల్హోత్రా.. విచారణలో విస్తుపోయే నిజాలు!

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో పలు కీలకమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విచారణ సమయంలో జ్యోతి ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం గానీ, తాను చేసిన తప్పునకు బాధపడుతున్న ఛాయలు గానీ కనిపించలేదని సంబంధిత వర్గాలు తెలిపినట్లు 'ఇండియాటుడే' ప్రచురించిన కథనం పేర్కొంది. అంతేకాకుండా, తాను కేవలం తన వాక్ స్వాతంత్ర్యాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నానని ఆమె దర్యాప్తు అధికారులతో చెప్పినట్లు సమాచారం. పాకిస్థాన్‌కు అనుకూలంగా ప్రచారం విస్తృతంగా వ్యాప్తి చేయాలని జ్యోతి మల్హోత్రాకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని, ఇది ఒక సరికొత్త తరహా యుద్ధమని కూడా దర్యాప్తు వర్గాలు తెలిపాయి.

ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత, జ్యోతి తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఆ దాడి ఘటనకు ఏ ఒక్క పాకిస్థాన్ పౌరుడు కూడా బాధ్యుడు కాదని ఆమె అందులో పేర్కొన్నట్లు సమాచారం. జ్యోతితో సన్నిహితంగా ఉన్న కొందరు పాకిస్థానీయులు ఆమెకు మరికొన్ని అదనపు పనులు కూడా అప్పగించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలో కూడా అధికారులు విచారణ ముమ్మరం చేశారు.

గతవారం హర్యానా పోలీసులు జ్యోతి మల్హోత్రాను గూఢచర్యం ఆరోపణల కింద అరెస్టు చేశారు. అప్పటినుంచి ఆమె గురించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గామ్ దాడి జరగడానికి ముందు ఆమె పలుమార్లు పాకిస్థాన్‌లో పర్యటించినట్లు, ఒకసారి చైనాకు కూడా వెళ్లి వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు



నెలకొన్న సమయంలో, జ్యోతి ఢిల్లీలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న డానిష్ అనే అధికారితో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. డానిష్ ఆమెను ఉద్దేశపూర్వకంగా ట్రాప్ చేసి, తమ కార్యకలాపాలకు వాడుకున్నట్లు గుర్తించారు.

పహల్గామ్ ఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు జ్యోతి ఆ ప్రాంతానికి వెళ్లిందని, అక్కడ పలు వీడియోలు చిత్రీకరించిందని కూడా పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని ఆమె పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అంశంపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ట్రావెల్ బ్లాగర్‌గా, యూట్యూబర్‌గా పేరున్న జ్యోతి మల్హోత్రా 'ట్రావెల్ విత్ జో' అనే పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఇప్పటికే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా భారత్‌లో అధికారులు నిలిపివేశారు.

# ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించేలా సీఎం రేవంత్‌రెడ్డి ముందడుగు వేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ కోరింది. ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు త్వరలో అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి మద్దతు కోరుతామని ప్రకటించింది. ఐదు పెండింగ్ డీఏలను చెల్లించాలనీ, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను వెంటనే ఇవ్వాలని విన్నవించింది. సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అందులో టీఎన్జీఓ సంఘం మాజీ నేతలు, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్సీ పి.సుధాకర్‌రెడ్డి, దేవీప్రసాద్, విఠల్, భుజంగరావు, హమీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలనా ఖర్చులన్నీ ఉ ద్యోగుల జీతభత్యాలతో చూపెట్టడం సరిగాదన్నారు. కోసుకున్నా తనదగ్గర పైసా లేదన్నట్టుగా సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగులపై ఇలాగే మాట్లాడి అబాసుపాలైన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యోగుల పరిష్కారం కోసం వేసిన మంత్రుల, నవీన్‌మిట్టల్ కమిటీలతో ఒరిగిందేమీ లేదనీ, వాటిపేరుతో కాలయాపన చేయాలని రాష్ట్ర సర్కారు చూస్తున్నదని విమర్శించారు. రిటైర్డ్ బెనిఫిట్స్ రాక 3 లక్షల మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. హెల్త్‌కార్డు ద్వారా ప్రతి ఉద్యోగికి కూడా నగదురహిత చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హోంగార్డులు, మోడల్ స్కూల్ రెగ్యులర్ టీచర్లుకు ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్లకు చెందిన రూ.8 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆరు డీఏలను రిలీజ్ చేసిన ప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఐదు డీఏలను విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# అసమానతల్లేని సమాజం కోసం పోరాడాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసమానతల్లేని సమాజం కోసం పోరాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. పేద, ధనికుల మధ్య తేడా, అంటరానితనం, స్త్రీ, పురుషుల మధ్య అసమానతల్లేకుండా సమాజం ఉండాలని సుందరయ్య భావించారని గుర్తు చేశారు. సుందరయ్య మార్గంలో పోరాటాలను ముందుకుతీసుకుపో వడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమా న్ని నిర్వహించారు. సుందరయ్య విగ్రహానికి జాన్‌వెస్లీ సహా పలువురు నాయకులు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనీ, అందరికీ విద్యావైద్యం ఉచితంగా అందాలనీ, పేద, ధనిక వ్యత్యాసం లేకుండా ఉండాలని సుందరయ్య కోరుకున్నారని చెప్పారు. ప్రతి మనిషికీ పనిచేసే హక్కుండాలన్నారు. వాటికోసం ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ దేశంలో కొద్ది మంది చేతుల్లో సంపద పోగవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భూస్వాముల చేతుల్లో, కార్పొరేట్ సంస్థల చేతుల్లో సంపద ఉంటున్నదని వివరించారు. ఈ దేశంలో ఒక్క శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద, 10 శాతం సంపన్నుల చేతుల్లో 90 శాతం సంపద పోగయ్యిందని అన్నారు. అట్టడుగున ఉన్న 50 శాతం పేదల చేతుల్లో మూడు శాతం సంపద ఉందన్నారు. అందుకే దేశంలో పేదరికం, దరిద్రం ఉన్నదని చెప్పారు. ఈ భూమిపై అందరికీ సమాన హక్కు ఉంటుందనీ,



భూపంపిణీ జరగాలని ఆయన ఆకాంక్షించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆయన నాయకత్వం వహించారని గుర్తు చేశారు. బాంచన్ దొర నీ కాల్మొక్తా అన్న పేదల చేతులతో బందూకులు పట్టించి తిరుగుబాటు చేసి భూస్వాములు, రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఉందని చెప్పారు. మూడు వేల గ్రామాలను విముక్తి చేసి ప్రజారాజ్యాలను ఏర్పాటు చేశారనీ, భూమిని పేదలకు పంచారని అన్నారు. వెట్టిచాకిరీని రద్దు చేశారని చెప్పారు. దేశంలో భూసంస్కరణల చట్టాన్ని సాధించారని వివరించారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,







నిర్మల్ జిల్లా బైంసా దేగం మే 19 అమృత్ తెలంగాణ ముధోల్ ఎమ్మెల్యే నివాసంలో కుంటాల లోకేశ్వరం మండలల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందించడం జరిగింది.

1. డి. వెంకటేష్ 22500/- పెంచికల్పడు గ్రామం
2. V. లక్ష్మి 37500/- నగర్ గ్రామం
3. పి. లక్ష్మి 60000 /- పిప్రి గ్రామం

**సీఎం సాయనిది చెక్కులు అందించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,**

చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో పిప్పిరి గ్రామ మాజీ సర్పంచ్ సాయన్న , మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, ఉన్నారు.

# నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి శ్రీకాంత్




నర్సాపూర్ జి నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన జి శ్రీకాంత్, నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 19 అమృత్ తెలంగాణ ముధోల్ లో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా నర్సాపూర్ జి మండల తహసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన జి శ్రీకాంత్, నర్సాపూర్,, తాసిల్దార్ గా పని చేసిన శ్రీనివాస్ నిజామాబాద్ కు బదిలీ పై వెళ్ళారు

# వివాహ శుభకార్యల్లో పాల్గొన్న బోరుంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వివాహ శుభకార్యల్లో పాల్గొన్న బోరుంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# రాళ్ల బోరిగం గ్రామంలో తొలగించిన బుద్ధ విగ్రహాన్ని పునప్రతిష్ఠించాలి.దళితుల పైన అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి

నిర్మల్ జిల్లా మే 19 అమృత్ తెలంగాణ కలెక్టర్ కి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ వినతి పత్రం అందజెత . ఈనెల 12న వైశాఖ బుద్ధ పూర్ణిమ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలంలో గల రాళ్ల బోరిగాం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, రమాబాయి మహిళా సంఘం మాల మహానాడు ల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి మూర్తి మానవతావాది మానవులందరికీ శాంతి మార్గాన్ని చూపెట్టిన మార్గదర్శకుడు గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని ప్రతిష్టించారు ఈ యొక్క విగ్రహాన్ని గ్రామంలోని సర్వే నెంబరు 249 లో గల 26 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1 ఎకరం ప్రభుత్వ భూమిలో మాత్రమే విగ్రహాన్ని ప్రతిష్టించుకొని జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగురవేసి పంచశీల ప్రార్థన గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని నిర్వహించుకొని అనంతరము భోజనాలు చేస్తున్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమృత భర్త ఎర్రం మురళి కల్లెడ సాయ రెడ్డి ఒని హనుమాన్లు కలిసి దళిత వర్గానికి చెందిన మాల కులస్తులపై అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, రమాబాయి మహిళా సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలపై కర్రలతో రాళ్లతో కొట్టడం జరిగింది అనేక రకాలైన బూతు మాటలతో తిట్టడం జరిగింది ఈ సంఘటన విషయంలో మహిళలకు తీవ్రమైన గాయాలైనవి ఇప్పటికీ వారు బైంసా ఆసుపత్రిలో నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు ఆ సంఘటన జరిగిన రోజు మాల మహానాడు నాయకుడు విట్టల్ కాంబ్లే , మాజీ సర్పంచ్ లక్ష్మణ్ లను అరెస్టు చేసి రిమాండ్ చేసి నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలుకు పంపడం జరిగింది రాళ్ల బోరుగం గ్రామంలో ఇప్పటికీ మహిళలు యువకులు అమాయక ప్రజలు భయాందోళన కు గురి అవుతున్నారు ఈ సంఘటనల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి బాధితులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సమావేశమున జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ మాట్లాడుతూ గత సంవత్సర క్రితము ఇదే భూమిలో 4 ఎకరాలలో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారు అప్పుడు ఎందుకు తొలగించలేరు ఇప్పుడు



ప్రతిష్టించిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఎందుకు తొలగించారు ప్రజలందరికీ సమాధానం చెప్పాలని అన్నారు తొలగించిన బుద్ధ విగ్రహాన్ని ఈనెల 30 వరకు పునప్రతిష్టించాలని డిమాండ్ చేశారు ఈ సంఘటనలో దళితులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు లేనియెడల దళిత బహుజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామీ,ఎలుగు గంగాధర్, కిరణ్, భూమేష్, ఆకుల రమేష్, భీమ్ ఆర్మీ నాయకులు జంగ్మే సాహెబ్ రావ్ రాళ్ల బోరిగం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామ రూపేష్ రెడ్డి జన్మదిన వేడుకలు




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బేల మండల కేంద్రంలోని A N గార్డెన్ లోలి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క,ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి,బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. సామ రూపేష్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీపీ గోపి ముదిరాజ్..

డిచ్ పల్లి :అమృత్ తెలంగాణ: తన సంపాదించిన వాటిలో కొంతమేర లబ్ధిదారులకు అందజేయాలని సదుద్దేశంతో గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు తన వంతు సహాయంగా 5000 రూపాయల చొప్పున 32 మందికి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వంను చాటుకున్నారు దర్పల్లి మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్. సోమవారం ఇందల్ వాయి మండలంలోని గౌరరం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో ఎంపీడీవో అనంతరావు, హౌసింగ్ ఏఈ అనూష అర్హ సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ గృహ నిర్మాణానికి మార్గదర్శకాలను వివరించారు అనంతరం ఎంపికైన లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలను అందజేశారు గ్రామంలో మొత్తం 38 మందికి ఇల్లు మంజూరయ్యాయని దానిలో 32 మంది కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు మిగతావారు ఇలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. పూర్తిగా నిరుపేదలై ఉండి డబ్బు లేని వారికి మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా వారికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలను అందజేసే విధంగా చర్యలు చేపడతానని ఒకసారి ఇల్లు పనులు మొదలైతే దాన్ని పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి ముదిరాజ్ మాట్లాడుతూ పేదింటి వారి కళ నెరవేర్చలన్న సంకల్పమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం లాబ్దిదారులకు ఒక వరంల మారిందన్నారు. గ్రామంలో ఇల్లు లేని వారు మిగలకుండా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మొత్తం 58 ఇల్లు మంజూరయ్యాయన్నారు. తను ఈసారి తన పంట పొలాల్లో వేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించిన తర్వాత 23 లక్షల రూపాయలు వచ్చాయని దానిలో మూడు లక్షల రూపాయలు నిరుపేదలు ,పేదలకు పంచడానికి



నిర్ణయించుకున్నానని ఆయన అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి తన వంతుగా 5000 రూపాయలను అందజేస్తున్నట్లు, దానిలో భాగంగానే ముగ్గు వేసిన వారందరికీ డబ్బులను అందజేస్తానని అభయమిచ్చారు. ఇదే కాకుండా ఇల్లు పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సైతం తన వంతు సహకారం అందజేస్తానని వారందరికీ హామీ ఇచ్చారు అడగకముందే పేదలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసిన ఇమ్మడి గోపి కృషి కి పలువురు అభినందించి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో పుట్టి పెరిగి ఉన్నత పదవులు తనకు దక్కాయని వారి సంక్షేమం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూనే ఉంటానని ఇమ్మడి గోపి ముదిరాజ్ పేర్కొన్నారు.ఇల్లు పాత్రలు రాలేదన్న ఆవేదన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే సహకారంతో అందజేస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గ్రామం తరపున లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుశీల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కరోబార్ రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ పథకాల ద్వారా అక్రమంగా లబ్ధి పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు సోమవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కొన్ని చోట్ల పథకాల లబ్ధి కోసం కొందరు వాస్తవాలకు విరుద్ధంగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుశ్చర్యలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇలాంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల నిర్ధారణ కోసం గ్రామ, వార్డు స్థాయిలలో సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులు, వాటిని వినియోగించి లబ్ధి పొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని



కలెక్టర్ స్పష్టం చేశారు.

# జూలై 15 కల్లా సాగు నీరు

మాక్లూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని బొంకన్ పల్లి, ముల్లంగి లిఫ్టు పనులను మాజీ జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పైపు లై ఎప్పటి వరకు పూర్తి చేస్తారని లిఫ్టు ఈ ఈ, డీ ఈ లతో చరవానిలో మాట్లాడారు. అధికారులు బదులిస్తూ బిల్డింగ్ పనులు ఒక్క స్లాబ్ అయిందని, రెండో స్లాబ్, రెండు మోటార్లు జూన్ 30 వరకు పూర్తి చేస్తామని, అలాగే ల్లక్మాపూర్ వద్ద 170 మీటర్ల పైపులైన్, బొంక న్ పల్లి చెరువు వరకు ఉన్న 1300 మీటర్ల పైపు లైన్ జులై 3 వరకు పూర్తి చేసి జులై 15 వరకు రైతులకు



సాగు నీరు అందిస్తామని హామిచారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ప్రమోద్, విఠల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిలుగు విత్తనాల పంపిణీ..

మాక్లూర్ :అమృత్ తెలంగాణ: ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బర్రోళ్ళ అశోక్ రైతులకు జిలుగు విత్తనాలను సోమవారం అందజేశారు. జిలుగు విత్తనాలకు రైతులు పట్టదర్ పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రావాలని, 30 కిలోల ఒక్కో బస్త రూ. 2137 చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి రాంబాబు, ఏ ఈ ఓ ఉమాదేవి, సొసైటీ సంఘ డైరెక్టర్లు పులమంటి గంగారం, మచ్చర్ల చిన్నయ్య, మచ్చర్ల రమేష్, కార్యదర్శి బి ప్రవీణ్, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా సుంకరి శ్రీకాంత్, ఎన్నిక



సారంగాపూర్ బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా సుంకరి శ్రీకాంత్

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మే 19 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండల బిజెపి కమిటీ ఎన్నిక... సారంగాపూర్ మండల కార్యవర్గాన్ని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి లిమహేశ్వర్ రెడ్డి, ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, ప్రకటించడం జరిగింది. మండల ఉప అధ్యక్షుడిగా సుంకరి శ్రీకాంత్,ను ఎన్నుకోవడం జరిగిందని క్రియాశీల కార్యకర్తగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కి అనుచరుడిగా పేరు ఉన్న వ్యక్తికి పదవి రావడం సంతోషంగా ఉందని మండల బిజెపి కార్యకర్తలు తెలిపారు

## హత్య యత్నం చేసిన ఇద్దరు నిందితులకు ఐదు సంవత్సరముల కఠిన కారా గార శిక్ష మరియు చెరో వెయ్యి రూపాయల జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉపాధి హామీ డబ్బుల కోసం దారుణంగా హత్య యత్నం చేసిన ఇద్దరు నిందితులు ఇలాంటి కఠినమైన శిక్షల వల్ల నేరాల శాతం తగ్గుముఖం పడుతుంది.


వివరాలలో

బోరిగాం గ్రామము ఇచ్చోడా మండలం లోని శివరాత్రి రోజున నర్సమ్మ (50), తేది 20.04.24 రోజు అర్థ రాత్రి 2 గంటలకు ఇద్దరు నిందితులు 1. బొర్రా విజయ్ కుమార్ మరియు

2 షేక్ మీనాజ్ హైమద్ లు, నర్సమ్మ ఇంటికి వచ్చి తలుపు కొట్టి లేపి ఆమెకు కు వచ్చిన ఉపాధి హామీ డబ్బులు ఇవ్వుమని అడగగా డబ్బులు ఇవ్వనందున విజయ్ కుమార్ నర్సమ్మ చేతులు పట్టుకొనగా షైక్ మీనాజ్ తనదగ్గర ఉన్నా కత్తి తో మెడ కోస్తుండగాఆమె కేకలు వేసింది. కేకలు వినిపించడం వల్ల చుట్టూ పక్కవాళ్లు అక్కడికి రావడం గమనించి ఇద్దరు పారిపోయారు, నరసమ్మ ఆస్పత్రి నందు చికిత్స తీసుకొని ప్రాణాపాయం నుండి బయటపడింది. దీనికిగాను, అప్పటి ఇచ్చోడా ఎస్ఐ జి. నరేష్ ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ నెంబర్ 62/2024 u/sec 307 r/వర్క్ 34 IPC కింద కేసు నమోదు చేసుకుని, కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ జి పండరి మరియు కోర్టు డ్యూటీ అధికారి బి.రవీందర్ రెడ్డి లు 10 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పి పి ఎం మధుకర్ గారు నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు గారు తీర్పును వెలువరిస్తూ ముద్దాయిలకు ఇద్దరికి ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఒకొక్కరికి ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి జి పండరి గారు తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో మరియు జిల్లా పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ముధోల్ తాసిల్దార్ కు వినతి పత్రం....

### అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు....




ముధోల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్ మే 19 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని బోరేగాం గ్రామంలో జరిగినటువంటి సంఘటన అందరికీ తెలిసిందే గౌతమ బుద్ధుని యొక్క విగ్రహాన్ని తొలగించి పది రోజులు గడిచినా కూడా అధికారుల నుండి కానీ ప్రభుత్వం నుండి కానీ ఎలాంటి హామీ రాకపోవడంతో ఈరోజు అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ముధోల్ మండలంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరూ సభ్యుల తీర్మానంతో ముధోల్ మండల తాసిల్దార్ శ్రీకాంత్ కు దాదాపుగా 100 మంది కార్యకర్తల సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఏ విధంగానైతే బుద్ధుని యొక్క విగ్రహాన్ని తొలగించి తీసుకెళ్లారు తిరిగి 26వ తేదీ వరకు అక్కడే విగ్రహాన్ని ప్రతిష్టించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల 27వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు మరియు ఆమరణ నిరాహార దీక్షలు కూడా ప్రారంభిస్తామని ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి మరియు గడపగడపకు తీసుకెళ్లి ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి విగ్రహాన్ని ప్రతిష్ఠిచాలని వారు తెలిపారు లేనియెడల ప్రభుత్వ భూమిలో ఉన్నటువంటి హనుమాన్ విగ్రహాన్ని కూడా తొలగించాలని అంబేద్కర్ సంఘం నాయకుడు తెలిపారు

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఆర్జీలు తీసుకుంటున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ, వైద్యం, విద్య, వ్యవసాయం, భూ వివాదాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల మంజూరు, పింఛను, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖలవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు అందించడంతో పాటు, సంబంధిత ఫైళ్లలో స్పష్టమైన రిమార్కులు చేర్చాలని ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రారంభించిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను నమోదు చేసి, వాట్సాప్ ద్వారా రసీదు పంపే విధానాన్ని అమలు చేశారు. జిల్లా లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలన, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక పెంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్ఎంఎస్ ను ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి - డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) డా అనిల్ కుమార్ ఐపిఎస్.

**జిల్లా పోలీసు కార్యాలయం నందు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.**

**జిల్లా నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వ్యవస్థను మరింత ప్రతిష్ట చేయాలి.**

**జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసిన డిజిపి(పర్సనల్).**

**జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయాన్ని పరిశీలించిన డిజిపి (పర్సనల్).**






అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతిని ధి జిల్లాలో ఉన్న శాంతిభద్రతల సమస్యలను, జిల్లా లో ప్రస్తుతం ఉన్న కేసుల వివరాలు, నూతనంగా అమలు చేస్తున్న విధానాలు, జిల్లా క్రైమ్ పై పూర్తి సమాచారాన్ని తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన డిజిపి(పర్సనల్) డాక్టర్ అనిల్ కుమార్ ఐపిఎస్ గారు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మరియు పోలీసు సిబ్బంది గౌరవ వందనాలు సమర్పించి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. మొదటగా పోలీసు ముఖ్య కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బంది మరియు పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి దేశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిజిపి (పర్సనల్) మాట్లాడుతూ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎలాంటి పెండెన్సీ లేకుండా కార్యాలయ ఫైల్స్ ను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో సోషల్ మీడియా నందు జరిగే వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్ ప్రతి ఒక్క సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను మరియు ఝూన్జాయి ఇలాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టే విధంగా ఖచ్చితమైన ప్రణాళికను అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో జరుగుతున్న మరియు ప్రస్తుతం ఉన్న శాంతిభద్రతల సమస్యలను మరియు జిల్లాలో నూతనంగా అమలు చేస్తున్న విధానాలు అనగా ఆదివాసులకు ప్రజలకు సమర్ క్యాంపులు, చిన్నపిల్లలకు ప్రత్యేకంగా చిల్డ్రన్ పార్కులు, సైబర్ క్రైమ్ ను అడ్డుకోవడానికి ప్రతి గ్రామంలో సిఐ స్థాయి అధికారితో వారానికి నాలుగు రోజులపాటు వివిధ గ్రామాలలో అవగాహన చేస్తూ ప్రజలన చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యేకంగా హైవేలపై రాంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం, సూచిక బోర్డులను పెంచడం, ప్రమాద స్థలాలలో జిగ్జాగ్ పద్ధతిని ఉపయోగించడం లాంటివి జరుగుతున్నాయని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసు వ్యవస్థ ద్వారా సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని గ్రామస్థాయిలో ఎలాంటి సంఘటన జరిగిన జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలిసే విధంగా పటిష్టమైన చర్యలను చేపట్టిన తెలిపారు. దొంగలను నేరాలను అరికట్టడానికి రాత్రి సమయాలలో గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాటిని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరగకుండా ఆపరేషన్ ఛబుత్ర ను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలం మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేకంగా డ్రైవర్లు ఏర్పాటు చేసి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జరిగిన నేనాలను పసిగడుతూ సరైన సమయంలో పరిశోధన చేస్తూ దొంగతనం పట్టుకోవడంలో నేరాలను నియంత్రించడంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సరైన విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, జిల్లాలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించి - సత్వరమే పరిష్కరించి.

**బాధితుల ఫిర్యాదుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ పరిష్కరించాలి.**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ**

**జిల్లా నలుమూలల నుండి 23 ఫిర్యాదుల స్వీకరణ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సోమవారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి తమ సాధక బాధకాలను జిల్లా ఎస్పీ కి తెలియజేయడం జరిగింది. సమస్యలను విన్న వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చి దిశా నిర్దేశం చేశారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 23 ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందజేయగా అందులో భూ కబ్జాలు, కుటుంబ కలహాలు, వడ్డీ వ్యాపారుల పై, భార్యాభర్తల కలహాలు, కోర్టు కేసులు, చిన్న చిన్న గ్రామంలో ఎదురయ్యే సమస్యలు, సొంత ఇంటి వారితో కిరాయిదారులతో ఉండే సమస్యలు లాంటివి జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగింది, సమస్యలను విన్న వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగమాధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 104 దరఖాస్తులు



అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ సందర్భంగా 104 అర్జీలు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయని తెలిపారు. జిల్లా పాలనాధికారి అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సీఎం ప్రజావాణి, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. అర్జిదారుని దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్జీకి సంబంధించిన సమస్య వివరాలను క్లుప్తంగా అర్థమయ్యేలా వారికి వివరించాలని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, RDO వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## ఉద్యమమే ఊపిరిగా ప్రజల కోసం అనునిత్యం పోరాడిన నాయకుడు



వీర్నపల్లి :అమృత్ తెలంగాణ: మార్క్సిస్ట్ మహొద్యమానాయుకులు ..అపర మేధావి ప్రజలే ప్రాణంగా.. ఉద్యమే ఊపిరిగా.. ప్రజల కోసం అనునిత్యం పోరాడిన ఉద్యమ నాయకుడు ఆదర్శనికి నిదర్శనం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యనీ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ వీర్నపల్లి మండల కేంద్రంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, సి ఐ టి యు జిల్లా నాయకులు నరేందర్, రాజేల్లయ్యా, భవన నిర్మాణ కార్మికులు బాబు, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరం నుండి ఎజెండా పాయింట్స్ అయినా ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఏకరీతి స్టిచింగ్, వలస పిల్లలు, వర్కింగ్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్, SSC నుండి ఇంటర్ అడ్మిషన్, ఆరోగ్య పాఠశాల, నార్నూర్ ఇంగ్లీష్ ఫౌండేషన్ నేర్చుకోవడం, SSC ఫెయిల్ రెమెడియల్ తరగతుల పర్యవేక్షణ అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా ఒపెన్ స్కూల్, ఉల్లాస్ కార్యక్రమం పై చర్చించి సర్వే నిర్వహించి చదువు మానివేసి వారిని గుర్తించాలని, ఒపెన్ స్కూల్ 8, 9 తరగతులు మానివేసిన వారు పై తరగతిలోకి వెళ్లేందుకు వారిని గుర్తించేందుకు , ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా ద్వారా ఇంటింటికీ వెళ్ళు సర్వే చేసి వయస్సు నిమిత్తం లేకుండా లర్నర్స్ ను గుర్తించి జిల్లాలో ఎంతమంది ఉన్నారో వారి వివరాలు సేకరించి ఉల్లాస్ యాప్ లో వాలంటీర్లు నమోదు చేయాలనీ, ప్రతీ రోజూ 25 ఇళ్లు సర్వే చేయాలని, మే చివరి వారం వరకు సర్వే పూర్తి చేసి లర్నర్స్ గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. సంభందిత SERP, MEPMA , DWO డిపార్ట్మెంట్ లకి మంగళవారం ఈ నెల 20 వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని Adult Education ద్వార నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎకరూప దుస్తుల స్టిచింగ్ స్కూల్స్ ఓపెన్ కాకముందే పూర్తికవాలని, మొత్తం స్కూల్స్ 1145 లో విద్యార్థుల మెజర్మెంట్ తీసుకోవడం జరిగిందనీ, ఇప్పటి వరకు 50 శాతం క్లాత్ వచ్చిందని తెలిపారు .ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ లో కొలతల విషయం లో జాగ్రత్తలు పాటించాలని విద్యార్థుల సైజ్ ప్రకారం స్టిచింగ్ చేయాలని అన్నారు. అలాగే బడి మానివేసి హెూటల్స్, రెస్టారెంట్లలో, డాబాల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించాలని, జిల్లాలో గల అన్ని హెూటల్స్, తదితర చోట్ల పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి వివరాలను సేకరించాలని లేబర్ అధికారిని ఆదేశించారు. గుర్తించిన పిల్లలను బడి లో చేర్పించాలని అన్నారు. పదవతరగతి లో ఫెయిల్ అయినా విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి, ఆన్ లైన్ తరగతులు, అభ్యాస దీపికలు , తదితర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరోగ్య పాఠశాల, నార్నూర్ ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్, SSC, ఇంటర్ అడ్మిషన్ పై సమీక్షించారు. ఈ సమావేశం లో విద్యా, వైద్యం, డీఈఓ, dieo, dwo, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఉండేలా చూడాలి



భీంగల్: అమృత్ తెలంగాణ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం భీంగల్ పురపాలక కార్యాలయం నందు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన హౌసింగ్ ఏఈ తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. పట్టణంలోని వార్డు నెంబర్ 1 లో అలాగే వివిధ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు ఈరోజు ముగ్గు పోయడం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిఖిల్, హౌసింగ్ ఇంజనీర్ మున్సిపల్ మేనేజర్ నరేందర్. వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమాన్ దీక్షదారులకు సోమవారం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.



పూజకు హాజరైన ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు



హనుమాన్ స్వాములకు స్వయంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రసాదం అందజేత

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమాన్ దీక్షదారులకు సోమవారం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారులి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ సీతారామ సహిత ఆంజనేయ స్వామి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేయగా... జై శ్రీ రామ, జై హనుమాన్ నామ స్మరణతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. పెద్ద సంఖ్యలో హాజరైన దీక్షదారులకు మహా ప్రసాదాన్ని అందించారు. వారికి ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు. చెడు అలవాట్లను వీడి సన్మార్గంలో నడవడంతో పాటు జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు.

## పూర్తిస్థాయిలో సానిటరీ ఇన్స్పెక్టర్లను నియమించాలి

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: పూర్తిస్థాయిలో సానిటరీ ఇన్స్పెక్టర్లను నియమించాలని, హెల్త్ అసిస్టెంట్స్ ను తిరిగి వారి స్థానంలో వారిని నియమించాలని, భారత రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఔట్ సో సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ జవాన్స్ యూనియన్ (బి ఆర్ టి యు) కమిటీ అధ్యక్షులు రమేష్ ప్రజావాణిలో విన్నవించారు. నగరపాలక సంస్థ నిజామాబాద్ లో పూర్తి స్థాయిలో సానిటరీ ఇన్స్పెక్టర్లను నియమించి హైల్త్ అసిస్టెంట్స్కు డిప్యూటెషన్ ద్వార వారిని తిరిగి హైల్త్ అసిస్టెంట్స్ గా పూర్తి స్థాయిలో జవాన్లను నియమించి అవుట్సోర్సింగ్ జవాన్లను తొలగించగలరు. ప్రస్తుతము పనిచేస్తున జవాన్లకు అవగాహన లేకపోవడంతో పనిచేస్తున్న డ్రైవర్స్-



సిబ్బందికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏలాంటి అర్డర్ కాఫీలు లేకున్నగాని ఓట్సోర్సింగ్ ద్వార జవాన్లుగా పనిచేస్తున్నారు. కావున ఈ విషయలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.


## తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

## స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫొటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




## జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com